క్లుప్తంగా

ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేత



దర్గా ఫొటో అందిస్తున్న నాయకులు

బోయినపల్లి(చొప్పదండి): చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సోమవారం మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎండీ. హుస్సేన్ బడా పహాడ్ ఫొటోతో పాటు, దర్గా ప్రసాదం అందజేశారు. ఎన్నికల్లో మేడిపల్లి సత్యం విజయం సాధించాలని బడా పహాడ్ దర్గాలో మొక్కుకోగా సత్యం ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొక్కులు చెల్లించుకున్నట్లు ఎండీ హుస్సేన్ తెలిపారు. ఆయనవెంట నాయకులు ఎండీ. బాబు, ఎండీ. షాబొద్దీన్ తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఐఈవో

సిరిసిల్లకల్చరల్/టౌన్ : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, విద్యాప్రమాణాలను మెరుగుపర్చాలన్నాలన్నారు. సంఘం ప్రతినిధులు శేఖర్, జుమన్, విష్ణుప్రసాద్, పరశురాములు, ఎం నవీన్‌రెడ్డి, క్రిపాకర్, కవిత, మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజు కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: కుటుంబ పోషణకర్త అనారోగ్యంతో మరణించగా ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులు, భార్య అనాథలయ్యారని దాతలు స్పందిస్తున్నారు. వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని నారాయణపూర్‌కు చెందిన అనుప రాజు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం డాక్టర్ పాముల శ్రీనివాస్ సోదరులు రూ.5వేల ఆర్థికసాయం చేశారు. రాజు మరణంతో భార్య శిరీష, కూతురు మనుశ్రీ(3), కుమారుడు(4 నెలలు) దిక్కులేనివారయ్యారు. చిన్నతనంలో భర్తను కోల్పోయిన ఆ కుటుంబానికి దాతలు అండగా నిలిచి ఆదుకోవాలని కోరారు. పాముల ఆంజనేయులు, పాముల స్వామి, పాములరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బోయినపల్లి: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. సుమారు 86 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ తెలిపారు. కే.భానుచరణ్ ఎనిమిదో తరగతి, పి.అక్షయ తొమ్మిదో తరగతి, పి.అమూల్య ప్రథమ స్థానం సాధించినట్లు సైన్స్ ఉపాధ్యాయుడు ఎం.రామకృష్ణ పేర్కొన్నారు.

ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ మీరాశేఖాద్రి దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం దర్గా పూజారి అబ్దుల్ రహీం ఇంటి నుంచి గంధంను ఊరేగింపుగా దర్గాకు తీసుకెళ్లారు. మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం నిర్వహించనున్నారు.

మార్మోగిన రామ నామస్మరణ

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి/ముస్తాబాద్/బోయినపల్లి/గంభీరావుపేట/తంగళ్లపల్లి/ వేములవాడ రూరల్/వేములవాడ అర్బన్/కోనరావుపేట : అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల ఉత్సవమూర్తులతో శోభాయాత్ర నిర్వహించా రు. హనుమాన్ చాలీసా, భజన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ని ర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. అయోధ్యలో జరిగే శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కా ర్యక్రమాన్ని వీక్షించేందుకు ఆలయ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడఅర్బన్ : కొడుముంజలో భక్తుల శోభాయాత్ర



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



కోనరావుపేటలో పూజల్లో పాల్గొన్న మహిళలు



మంగళహారతులతో మహిళలు



బోయినపల్లి: నర్సింగాపూర్‌లో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దంపతులు



విజ్ఞాన్ కాన్సెప్ట్ స్కూల్‌లో చిన్నారుల సీతారాముల వేషధారణ



ఎల్లారెడ్డిపేట : నారాయణపూర్‌లో భక్తుల శోభాయాత్ర



జెండాతో చిన్నారి



తంగళ్లపల్లిలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



ముస్తాబాద్‌లో భక్తుల ర్యాలీ



ఎల్లారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయంలో దీపాలంకరణ



వీర్నపల్లి : ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న భక్తులు



వేములవాడ రూరల్ : ఫాజుల్‌నగర్‌లో..



కోనరావుపేట : సుద్దాలలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



బోయినపల్లి రామాలయంలో భక్తుల పూజలు

నాణ్యమైన విద్య అందించాలి

సిరిసిల్లఎడ్యుకేషన్: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాధికారి రమేశ్ అన్నారు. తంగళ్లపల్లిలోని కేజీబీవీలో పీర్ గ్రూప్ లర్నింగ్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యారులు 10 జీపీఏ సాధించేందుకు కృషిచేయాలన్నారు. జెండర్ అండ్ ఈక్విటీ కో ఆర్డినేటర్ పద్మజ మాట్లాడుతూ కేజీబీవీల్లోని పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి జిల్లాలో కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ శైలజ, అనంతాచార్య, వనిత, శ్రీనివాస్, ఎస్‌వో శ్యామల, 60 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో రమేశ్

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను తంగళ్లపల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (ఛోటు) ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సన్మానం



సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, కళాకారులు

వీర్నపల్లి: మండలకేంద్రంలో మాజీ కళాకారులకు మండల సంస్కృతి కళాకారుల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం అధ్వర్యంలో సోమవారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కళాకారులు కమ్మరి నందయ్య, భూత ఎల్లయ్య, కమ్మరి మురళి, లక్ష్మీనారాయణ, కుమ్మరి దేవయ్య, దేశరాజు సత్తయ్య మాట్లాడారు. అనంతరం గ్రామంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన వేశారు. మండల సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, ఉపసర్పంచ్ బోయిని రవి, యువ కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు అందజేత



యువకులకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న సర్పంచ్

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటలోని చైతన్య యూత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు సర్పంచ్ కెంద గంగాధర్ క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు క్రీడా పోటీల్లో పాల్గొని గ్రామానికి గుర్తింపు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొక్కాల దేవరాజు, బైరగోని రాజేశంగౌడ్, నందూగౌడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సావనపెల్లి శంకర్, అధ్యక్షుడిగా కట్ట శే ఖర్, ఉపాధ్యక్షుడిగా కట్ట ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా కట్ట జగదీశ్ వర్ధన్, కార్యదర్శిగా కట్ట నాగరాజ్, కోశాధికారిగా నాగి భరత్, ప్రచార కార్యదర్శిగా కట్ట సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపార



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

ఎల్లారెడ్డిపేట: అయోధ్య రామాలయంలో బాలరాముడి ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని ఇద్దరు యువకులు సోమవారం రక్తదానం చేశారు. మండలంలోని కోరుట్లపేటకు చెందిన బీఎస్పీ కార్యకర్తలు మోకినపల్లి అనిల్, బర్కుటి సుమన్ రక్తదానం చేశారు. వీరిని ఆ పార్టీ గ్రామాధ్యక్షుడు దినేశ్ అభినందించారు.

వినతిపత్రం అందజేత



గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లకోసం లబ్ధిదారుల జాబితా ప్రకటించారు. వారికి ఎలాంటి మంజూరు ఉత్తర్వులు అందించలేదు. సోమవారం పలువురు నా యకులు, లబ్ధిదారులు మండల రెవెన్యూ కా ర్యాలయంలో అధికారులకు ఉత్తర్వుల కోసం వినతిపత్రం అందజేశారు.

ఉచిత వైద్యశిబిరం



బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ గ్రా మ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సో మవారం కరీంనగర్ సన్‌షైన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆస్పత్రి వైద్యులు, నాయకులు జూలపల్లి అంజన్‌రావు, ప్రోగ్రాం ఇన్‌చార్జి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 1054 దరఖాస్తులు

ముస్తాబాద్: మండలంలోని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి స్పందన లభించిందని తహసీల్దార్ గణేశ్ తెలిపారు. మండలంలో 1054 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 18 ఏళ్లు నిండిన యువత ఓటరు జాబితాలో నమోదు చేసుకున్నారన్నారు. ఓటరు జాబితాలో సవరణలకు తక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. పట్టణంలోని ఏడు కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రుద్రంగి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

రుద్రంగి(వేములవాడ): సీతారాములవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బాలరాముడి ప్రాణప్రతిష్ట జరగడం చాలా సంతోషకరమన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో అన్నదాన నిర్వహించారు. బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆలయ ఆవరణలో ఎల్ఈడీని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గట్ల మీనయ్య, సర్పంచ్ తర్రె ప్రభలత, పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, నాయకులు, ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు

హరిప్రసాద్‌కు సన్మానం

సిరిసిల్లటౌన్: సిరిసిల్లకు చెందిన ప్రముఖ చేనేత శిల్పి వెల్ది హరిప్రసాద్ దంపతులను సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం సోమవారం ఘనంగా సన్మానించింది. కార్యాలయంలో చైర్‌పర్సన్ జిందం కళ, కమిషనర్ ఎండీ ఆయాజ్‌ల చేతులమీదుగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ..అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా శ్రీరామ నామం , పట్టాభిషేకం, రామాయణంలోని పలు ఘట్టాలను, అయోధ్య రామ మందిరాన్ని చీరపై చిత్రాల రూపంలో పొందుపర్చి పట్టుచీరను హరిప్రసాద్ అద్భుతంగా నేశారన్నారు. అనంతరం వెల్ది హరిప్రసాద్ దంపతులకు రూ.11వేలు నగదు కానుకగా అందించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న చైర్‌పర్సన్ కళ, కమిషనర్

బల్దియా అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

సిరిసిల్లటౌన్: మున్సిపల్ పాలకవర్గం అవినీతి, అక్రమాలు, బంధుప్రీతితో పట్టణం అభివృద్ధిలో కుంటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ యెల్లె లక్ష్మీనారాయణ ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ నేతలతో కలిసిన నిరసన చేపట్టి మాట్లాడారు. కూరగాయల మార్కెట్‌లోని పది దుకాణాల్లో చైర్‌పర్సన్ బంధువు బ్లీచింగ్ టెండర్ దక్కించుకుని పౌడర్ నిల్వ చేయగా షెట్టర్లు పూర్తిగా చెడిపోయాయన్నారు. చైర్‌పర్సన్ బంధువు కావడంతో పాలకవర్గం ప్రజాస్తులు పాడైనా పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపాలిటీలో అక్రమాలు పెచ్చుమీరాయని, వాటిపై సీబీఐ విచారణ జరిపిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు కల్లూరి చందన, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, రమేశ్, శంకర్, కుమార్, లక్ష్మణ్, బాలరాజు, రాజు తదితరులున్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

తంగళ్లపల్లి: మండలంలోని పాపయ్యపల్లెలో వికసిత్ భారత్ సంకల్ప యా త్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను గురించి వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చే శారు. సర్పంచ్ రేవతి కొమురయ్య, ఎంపీటీసీ దుర్గాప్రసాద్, అధి కారులు, పాల్గొన్నారు.